# ట..ట..ట!

"ట్రీ టటట అనవే గుంట పిల్లకానా! నీ వయసెంతో తెలుసునే?"

అని అత్తయ్య గద్దించేసరికి నాచుట్టుపరిధి క్రిందవున్న భూదేవితోసహా నా పాపిటలో మొండి కత్తి నిటాగ్గానిల్చున్న కేసరపు కొస దాకా కంపించిపోయాం క్షణంపాటు! ఆవిడ గర్జింపువింటే కేసరులు కూడా తోకముడు స్తాయి అరి!

అత్తయ్యని అవహేళన చేస్తున్నానని ఎవరైనా అనుకునేరు! అత్తయ్యలాంటి వ్యక్తిని గురించి చెపుతున్నాను. ఆమెలాంటి వారి గురించి మీకు తెలీదనికాదుస్మండీ! అయితే అనేకతరహాల వ్యక్తులని చూస్తాం! ప్రతి వ్యక్తికీ ఒక్కొక్క ప్రత్యేకత వుంటుంది. ఆప్రత్యేకవిశేషం వ్యక్తిగతి మైనప్పుడు తంటాలేదు. అదిమాత్రంఒకొక్కసందర్భంలో ఇలా-అంటే అత్తయ్యమాదిరి, ఇతర్ల మీద విరుచుకుపడుతూంటుంది! ఇలా విరుచుకుపడ్డప్పుడే దానిఘాటు మనని వుక్కిరిబిక్కిరి చేసేస్తుంది!

అయితే ఈ సందర్భంలో నా పొరబాటేమీ లేదని నేను చెప్పటంలేదు.

అత్తయ్య ఆవీధిలో వుందన్నా మనం మాట జాగ్రత్తపడాలి. అక్కడే వచ్చింది పేచీఅంతా! నేను కొంచెం సరదాగా ఆరిందాలా వాగేరకం!

అటు అత్తయ్య!

అత్తయ్య వయసుకి పెద్దది (అధమం మా పిల్ల సజ్జుకంటె!) కాబట్టి తాను చాలా ప్రపంచం చూశాను అంటుంది! కాబట్టి తను చూసిన ప్రపంచంగురించి మనకి చెప్తానంటుంది! మనమంతా వినాలంటుంది. కాని ఆవిడ చెప్పగా విన్నవిశేషాన్ని ఎక్కడ ఎవరితో తిరిగి చెప్పినా-అవిశేషానికీ-తద్విశేషంలోవున్న వాక్య వాక్యానికి 'ట' అనే అక్షరం తగల్చాలట! ఆ విశేష సంఘటనను మనం చూసివుండకపోతే, ఆవిశేష సంఘటనకు మనం ప్రత్యక్షసాక్షులం కానిపక్షాన దాన్ని మనం 'ట' కారం తగల్చకుండా చెప్పినట్లయితే ఆవిశేషాన్ని మనం స్వంతం చేసుకో ప్రయత్నించినట్లవుతుందట! దాని వల్ల అత్తయ్య 'కాపీరైటు' కి భంగం కలుగుతుందికాబోలు!

కాలచక్రంక్రిందపడి నలిగిపోయిన ఈ సంఘటనలకూ, వానియందు పాత్ర వహించిన వ్యక్తుల ప్రత్యేకహక్కులకూ ఏలు వంటి భంగం వాటిల్లకుండా అన్యాయం జరగకుండా కాపాడేపూచీ, బాధ్యతా ఆవిడగారు స్వంతం చేసేసుకుంది! ఈ బాధ్యతా నిర్వహణలో ఆమె దీక్ష అనిర్వచనీయం, అనుపమానం, అనంతం. కాబట్టి ఏదైనా ఒక సంఘటనగురించి ఆ సంఘటనలో పాత్రవహించిన వ్యక్తులందరూ ఏకగ్రీవంగా, అభిప్రాయభేదంలేకుండా, జరిగినది జరిగినట్లూ మనకి చెప్పినదానిని అక్షరం పొల్లుపోకుండా మనం-పై వాళ్ళం-అంటే ఆ సంఘటనకు సంబంధించనివాళ్ళం చెప్పకోవాలంటే, ఆసంఘటనాభివర్ణనలో సాధ్యమైనన్ని 'ట' లు తగిల్చి మరీ ఇదవాలి! లేదా అత్తయ్యదంచే రెండు గంటల లెక్చరుని కిక్కురుమనకుండా వినాలి! మనం ఆదమరపుగానో పొరబాటునో 'ట' కారం తగల్చకపోయామో వెంటనే అత్తయ్య మనని

## కొటుమర్తి భ్రమరాంబ

సవాల్ చేసి 'క్రాసెగ్జామిన్' చేసి, మనకీ విషయంలో ప్రత్యక్షానుభవం లేదని రూఢి చేసి, మనకి ప్రత్యక్షానుభవం లేని విషయానికి 'ట' కారాన్ని తగల్చనందుకు వెటకారం చేసి, హేళనచేసి, మందలించి, చీదరించి, ఛీత్కారంచేసి తల వాయగొట్టేస్తుంది!

ఈ అనుభవం నాకు బాగా వుండీ, ఆవేళ ఏవో కబుర్లు చెప్పకుంటూ, సావిట్లో అత్తయ్య వున్న సంగతి మరిచిపోయి అన్నా—"ఓస్! వీళ్ళేమిటి మహా! అసలు కోతంటే తాతయ్య!"

సంభాషణాంశం ఇక్కడ చెప్పటం అసందర్భం కాదనుకుంటా?

మామయ్యచుట్టూ కుర్రాళ్ళు చేరి ఆడుతున్నారు! మామయ్య నేలమీద తేలు బొమ్మని గీశాడు. కుర్రాళ్ళని సంబోధిస్తూ సవాల్ చేశాడు. "దీనితోకచివర్న వేలెవడు పెట్టగలడురా? మంత్రంవేసి నిముషంలో విషం ఎక్కించేస్తా!"

మహావీరుడనని బయల్దేరుతాడు ప్రతిదానికీ మొండి జెగ్గడు! "ఓ ఏదీ చూద్దాం" అంటూ బోర విరుచుకు చుట్టూ చూశాడు, గర్వంగా! మిగిలిన కుర్రకారు వాడిని రంగస్థలం మధ్యకు తోసి చుట్టూ మూగారు.

వాడిని భయపెడ్తూ మామయ్య అన్నాడు-"ఒకే ఎక్కిన తరువాత దిగడం ఒక అరగంట పైన పడుతుంది సుమా!"

"భయమేమిటి!" అన్నాడు జెగ్గడు జంకుగా.

"సరే! బొమ్మ తేలుబొమ్మ! తేలుకి తోకవుంది. తోకచివరన కొండివుంది; కొండికిముల్లు. ముల్లుసూదికొసని నీ కుడిచేతి చూపుడువేలు కొసనిఆన్చి గట్టిగానొక్కిపట్టు" గారడీవాడు 'మెస్మరైజ్' చేస్తున్నట్లు, చూస్తూ అదోరకం భయంకరంగా అన్నాడు మామయ్య! బొమ్మకు దగ్గరగా మోకాళ్ళమీదపడి, వణుకుతున్న కుడిచేతి చూపుడు వ్రేలిని జాలిగాచూస్తూ భయం భయంగా తేలుతోక చివరివైపు జాపుతూ మధ్యలోఆగి, నిండుకొచ్చిన గొంతుకతో, "మరి నీకు తేలుమంత్రం వచ్చునా?" అని అడిగాడు నాగమ్మ!

"ఓ!" అన్నాడు మామయ్య ధీమాగా.

వీడికితప్పలేదు. కళ్ళుమూసుకుని ఘుబుక్కున వేలుపెట్టేశాడు...ఏదీ! ఎక్కిందా? కళ్ళుతెరచి ఎందాకాఎక్కిందో చూడబోయాడు.

"నువ్వు చెయ్యిపెట్టి వూరుకోవటం కాదురా! 'ఎక్క, ఎక్క ఎక్క' అంటూండాలి" అని మామయ్య ఈగారడీకి ఓచిన్నచిట్కా చెప్పాడు!

వాడుఏడుపుకి ఏమాత్రమూ దూరంలేని గొంతుకతో "ఎక్క ఎక్క, ఎ—" అన్నాడు.

ఇంకేముంది! రెండోమాటు ఎక్క


కలవరపడు స్త్రీలకు



"కుమారి" మాత్రలు మరువకండి. మీ ఆరోగ్యం రక్షించును. చింతఅనవసరం వెం (సాదా) రు. 3/- (స్పెషల్) రు. 5/- (ఎక్‌స్ట్రా స్పెషల్) 8/- పోస్టేజిప్యాకింగు ప్రత్యేకం

Mrs. P. Devee, F.D.S. (AP) Calcutta-40.

Stockists.—(1) Indo Medical Supplies, 3, Pauliappan St., G. T. Madras;
(2) L. M. Mukerji & Sons Ltd., 167, Dharamtola St., Cal—13.

## కుటుంబంలో అందరకూ వస్త్రాలు



తరతరాలుగా ఆదరింపబడుతున్నవి; ఈనాటి అభిరుచులకు సరిపడేవి – చేనేత వస్త్రాలు – కుటుంబంలో పెద్దా, పిన్నా ధరించేందుకు. గృహాలు చక్కగా అలంకరించుకొనేందుకు – చేనేత వస్త్రాలు – దేశీయ చేనేత కళాకారులు మీ కోసం తయారు చేస్తున్నవి.

నాణ్యతకూ, చవకైన ధరలకూ పేరెన్నిక గన్నవి కనుకనే చేనేత వస్త్రాలంటే అంతటా ఇంత మోజు.

**చేనేత వస్త్రాలు**

ALL INDIA HANDLOOM BOARD

**ఆల్ ఇండియా హాండ్‌లూమ్ బోర్డు**

షాహిబాగ్ హౌస్, విటిట్ రోడ్, బొంబాయి.

DA-57/95


# ట...ట...టా!

మనటంతోనే తపీమని వాడిబుజాలమీద ఎక్కిసికూర్చున్నాడు మామయ్య! కుర్రాళ్ళంతా ఘొల్లుననవ్వేశారు. మొండిజెగడూ నవ్వేడు! ఆనవ్వులో 'స్పోర్ట్స్‌మన్ స్పిరిట్' కన్న ఎక్కింది తేలువిషం కాదు మామయ్యే కదా అనే 'రిలీఫ్' ఎక్కువగా ధ్వనించింది.

ఇలా కుర్రాళ్ళలో చేరిపోయి, కుర్రాళ్లైపోయి, వాళ్ళని ఏడిపించి, నానాఅల్లరిచేసి అత్తయ్యలచేత చెవులు మెలేయించుకునే మామయ్యలకోతిచేష్టల చర్చజరుగుతూంది! ఊరుకోక ఆరిందాలా నేనుఅన్నా— "ఓస్! వీళ్ళమిటిమహా! అసలు కోతంటే తాతయ్య!"—అని, అక్కడే పావిట్లో అత్తయ్యవుందన్న సంగతి మరచిపోయి!

దాంతో ఓ ఫెళఫెళార్భాటం విరిగి పడ్డాది నాయీచిన్నబుర్రపైన!

"'ట!' 'ట!' 'ట!' 'ట' అనవే గుంట పిల్లకానా! నీవయసెంతో తెలుసునే?"

నేను ఏంచెయ్యాలోతోచక అత్తయ్య ప్రతిపాదించిన ఈ 'ఎమెండ్‌మెంటు'ని బేషరతుగా అంగీకరించి, "అటసటలుటకోట తటంటటేట తాటతటయ్యట!" అని ఆమె ప్రశ్నకు సమాధానంగా "నాటవటయాట స్నట పటదిట హేటనుట ఏటళ్ళట అట త్తటయ్యాట!" అన్నాను.

... ... ... ... ...

ఆసాయంత్రం ఏడుగంటలకి అత్తయ్య వెళ్ళేక అందరంజట్టుకలసి గంధంతీసి ఒకరినుదురుకొకరం సానుభూతితో పట్టించుకున్నాం! ముక్కుతూ మూలుగుతూ పడుకున్నామేగాని నిద్దరలేదు. పొరబాటు కునుకుపట్టిందో మరుక్షణమే అత్తయ్య భీకరస్వరూపం తాండవమాడుతూ వీపుమీద ఛెళ్ళనకొట్టినట్టులేపి కూర్చోపెట్టి మరీ శాంతించేది.

మర్నాటిపుదయం 'ట' భాషని అత్తయ్య సమక్షంలో మాట్లాడనని హామీ రాసిచ్చే వరకూ నాకు గుక్కెడు కాఫీనీళ్ళివ్వకుండా పేచీపెట్టారు మావాళ్ళు!

ఒక్కప్రార్థన! దీన్ని మీరెవరుచదివినా, లోపలేచదువుకోండి. వీలైనంతవరకూ దీన్ని గురించి చర్చించుకోకండి. కాక దీన్ని చర్చించుకోవాలనే ముచ్చట ఎక్కువగా వుంటే .నాలుగుమూలలా పరకాయించి చూసి మరీ ఆరంభించండి! ఎందుకైనా మంచిది ఇటూ అటూ 'సెంట్రీ'ని పెట్టుకుంటే! ఎందుచేతంటే అత్తయ్యదగ్గిర మరో అవలక్షణంవుంది—అనుకోకుండా, ఆసమయాల్లో అమాంతంగా కొనిచోట్ల ప్రత్యక్షమై మనని బేజారెత్తించేయగలదు అత్తయ్య!

పారాహుషార్!

★